రాగం: సౌరాష్ట్ర

తాళం: ఝంపె

పురుషోత్తముడ నీవే పుణ్యముగట్టుక నన్ను
దరిజేర్చి రక్షించి దయజూడవే

1. ధరలో యాచకునకు ధర్మాధర్మము లేదు
సిరులకాముకునకు సిగ్గు లేదు
పరమపాతకునకు భయమించుకైన లేదు
విరసపునాకైతే వివేకము లేదు

2. మించిన కృతఘ్నునికి మేలెన్నడును లేదు
చంచలచిత్తునికి నిశ్చయమే లేదు
అంచక నాస్తికునకు ఆధారమే లేదు
కొంచని మూర్ఖుడ నాకు గుణమే లేదు